అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఉద్దేశించి తెలంగాణభవన్‌లో మాట్లాడుతున్న పార్టీ అధినేత కేసీఆర్. పక్కన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్. ఈ సమావేశానికి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు.

ఏడాదిలో అల్లకల్లోలం

మొదటిపేజీ తరువాయి...

కాలిపోతున్న మోటర్లు మొదలైన రైతాంగ సమస్యలపై ఉభయసభల్లో పోరాటం చేయాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న మంచినీటి కొరత తదితర అంశాలపై శాసనమండలి, శాసనసభలో ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం అనుసరిస్తున్న మోసపూరిత వైఖరిని నిలదీయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న రైతాంగ స్థితిగతులను కండ్లకు కట్టి ఆ సమస్యల పరిష్కారం విషయంలో సర్కార్ మెడలు వంచి రైతాంగానికి న్యాయం చేసే దిశగా కార్యాచరణ ఉండాలని, ఆ దిశగా సభలో ప్రస్తావించాలని కేసీఆర్ ఉద్బోధించారు.

బీసీ, ఎస్సీ రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా..

బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు మద్దతుగా బీఆర్ఎస్ తన గొంతు వినిపించాలని ప్రజాప్రతినిధులకు కేసీఆర్ సూచించారు. గొర్రెల పంపిణీ, చేపల పంపిణీ కార్యక్రమాల అమలులో విఫలమైనందుకు ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా దయనీయంగా మారి, గురుకుల పాఠశాలలు నిర్వీర్యం అవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. గురుకులాల నిర్వహణ విషయంలో ప్రభుత్వ తీరును ఎండగట్టాలని సూచించారు. విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్ విడుదల చేయకపోవడం, వైద్యరంగంలో దిగజారుతున్న ప్రమాణాలు తదితర ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ ప్రయోజనాలు, డీఏలు, పీఆర్సీ అమలు కోసం ఉద్యోగ సోదరుల పక్షాన సభలో ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేలా కొట్లాడాలని సూచించారు. దళితబంధు నిలిపివేతపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు.

ప్రజల గొంతుకగా నిలవాలి

కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు పడుతున్న కష్టాలు వెలుగులోకి తెచ్చి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వారి గొంతుకగా ఉభయసభల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని కేసీఆర్ ఉద్బోధించారు. ఉభయసభలు ప్రారంభమయ్యే నిర్దేశిత సమయానికి ముందే సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. బీఆర్ఎస్ మీద రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని, వేస్తున్న నిందలను బలంగా తిప్పికొట్టాలని చెప్పారు. దాదాపు మూడు గంటలపాటు సాగిన బీఆర్ఎస్ఎల్పీ సమావేశం పలు అంశాలను చర్చించింది. ప్రజా సమస్యల మీద ఉభయసభల్లో ప్రతిభావంతంగా పోరాడేందుకు, సభ్యులను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకునేందుకు వీలుగా డిప్యూటీ లీడర్లను నియమించనున్నట్టు కేసీఆర్ ప్రకటించారు. సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న శ్రవణ్‌కుమార్

లోకం పోకడ



ఇద్దరు పిల్లల నిబంధన వద్దు

- తొలగింపునకు చొరవ చూపండి

హైదరాబాద్, మార్చి11 (నమస్తేతెలంగాణ): స్థానిక సంస్థల్లో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధనను తొలగించేందుకు కృషి చేయాలని తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌కు జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ భవన్‌లో కేసీఆర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి రాష్ట్రంలో తెచ్చిన ఈ విధానాన్ని ఇటీవలే ఆంధ్రప్రదేశ్ తొలగించిందని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణలోనూ ఎత్తివేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు.

5 లక్షల మందికి రాజీవ్ యువవికాసం

హైదరాబాద్, మార్చి 11 (నమస్తే తెలంగాణ): రాజీవ్ యువవికాసం ద్వారా రాష్ట్రంలోని 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువతీ యువకులకు రూ.6 వేల కోట్లతో స్వయం ఉపాధి పథకాలను అందిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. హైదరాబాద్ కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. వీరనారి చాకలి ఐలమ్మ యూనివర్సిటీ నిర్మాణానికి ప్రభుత్వం రూ.540 కోట్లు కేటాయించినట్టు వెల్లడించారు.

తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు

దోమలపెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద మాస్టర్ రోబో

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లోకి రోబోలు

- అన్వి రోబోలతో సహాయ చర్యలు ప్రారంభం
- రెస్క్యూ బృందాలతో ఉన్నతాధికారుల సమీక్ష

హైదరాబాద్, మార్చి11 (నమస్తే తెలంగాణ)/అచ్చంపేట: ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యల కోసం రోబోలు రంగంలోకి దిగాయి. టన్నెల్ లోపల నెలకొన్న ప్రతికూల పరిస్థితుల్లో అధికారులు ఈ రోబోలను రప్పించారు. మంగళవారం ఉదయం అన్వి రోబోటిక్స్ సంస్థ ప్రతినిధులైన విజయ్, అక్షయ్ ఏఐ అధారిత కెమెరా గల మాస్టర్ రోబోతో సహా సొరంగంలోకి వెళ్లి సహాయ చర్యలను ప్రారంభించారు. 110 మంది సహాయక బృందం కూడా లోపలికి వెళ్లింది. మరో మూడు రోబోలను బుధవారం టన్నెల్‌లోకి పంపించనున్నారు. మాస్టర్ రోబో ద్వారా ఈ మూడు రోబోలు ఆటోమెటిక్‌గా పనిచేసే విధంగా టన్నెల్ బయట కార్యాలయంలో సెటప్ ఏర్పాటు చేశారు. ఒక రోబో మట్టి, బురద, తొలగించనుండగా, మరో రోబో వాటర్‌ను, ఇంకొకటి రాళ్లను తొలగించి చూర్ణంగా మార్చడం, ఇతర పనులు చేపట్టనున్నట్టు బృందం నిపుణులు తెలిపారు. టన్నెల్‌లో లోపల మృతదేహాల కోసం కేరళ క్యాడవర్ డాగ్స్, జీపీఆర్ ర్యాడార్ గుర్తించిన డీ-1, డీ-2 ప్రదేశాల్లో తవ్వకాలు జరుపుతున్నారు. డిజాస్టర్, మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌తో కలిసి సొరంగంలో కొనసాగుతున్న సహాయ చర్యలను మంగళవారం సమీక్షించారు. టన్నెల్ కార్యాలయంలో ఉన్నతాధికారులు, రెస్క్యూ బృందాలతో ఆయన మాట్లాడి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. రోబోటిక్స్, మెకానికల్ పరికరాల వినియోగం, మట్టి తొలగింపు ప్రక్రియ, భద్రతా చర్యలను వారు వివరించారు. సమావేశంలో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, అన్వి రోబోటిక్స్, హైడ్రా అధికారులు, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం, ర్యాట్ మైనర్స్, దక్షిణ మధ్య రైల్వే, కేరళ కడావర్ డాగ్ స్క్వాడ్ బృందాల అధికారులు పాల్గొన్నారు.

హరీశ్‌రావుపై ఆరోపణలు సహించం

- కాంగ్రెస్ నేతలు ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి
- మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్ హెచ్చరిక

హైదరాబాద్, మార్చి11 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ నాయకులు గాంధీభవన్‌లో కూర్చొని మాజీ మంత్రి హరీశ్‌రావుపై ఆరోపణలు చేస్తే సహించేదిలేదని మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్ హెచ్చరించారు. మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్‌కు హరీశ్‌రావును విమర్శించే స్థాయి ఎక్కడిదని ప్రశ్నించారు. ఒబెదుల్లా ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని మంగళవారం ఒక ప్రకటనలో హితవు పలికారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీజేపీతో కుమ్మక్కై పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అల్పోర్స్ చైర్మన్ నరేందర్‌రెడ్డిని ఓడించారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి ఎక్కడ ప్రచారం చేస్తే అక్కడ కాంగ్రెస్ అడ్రస్ గల్లంతవుతున్నదని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మహారాష్ట్ర, ఢిల్లీ, కరీంనగర్‌లో ప్రచారం చేసి కాంగ్రెస్‌కు అడ్రస్ లేకుండా చేశారని ఎద్దేవా చేశారు. మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్‌గా ఒబెదుల్లా ముస్లింలకు చేసిందేమీలేదని దుయ్యబట్టారు. నిజంగా ఆయనకు చిత్తశుద్ధి ఉంటే షాదీముబారక్ కింద రూ.లక్షతోపాటు ఇస్తామన్న తులం బంగారం, మైనార్టీల సబ్‌ప్లాన్ గురించి ముఖ్యమంత్రిని ప్రశ్నించాలని హితవు పలికారు.

నీళ్ల కోసం మళ్లీ మొదటికి

- ఎవుసం మొదటికొచ్చింది.. ఏంబాగలేదు
- కాంగ్రెసోళ్లు తెలంగాణను భ్రష్టుపట్టిచ్చిండ్రు
- నాగార్జునసాగర్‌ల నీళ్లన్నీ ఒడగొట్టించిండ్రు
- ఏపీ సీఎం చంద్రబాబు చేతిలో కేఆర్ఎంబీ
- వాటాకు మించి నీళ్లు తీస్కపోతున్నా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు అడిగే దమ్ములేదు
- మళ్ల ఉద్యమం చేయాల్సిన రోజులు వచ్చినయ్
- మీ పదేండ్ల పాలనలో ఎలాంటి కష్టం లేకుండె
- తెలంగాణ భవన్‌లో బోర్ల రామిరెడ్డి ఆవేదన
- నల్లగొండ నుంచి కేసీఆర్‌ను కలిసేందుకు రాక
- 'రామన్నా.. బాగున్నవా?' అంటూ ఆత్మీయంగా పలకరించిన కేసీఆర్



తెలంగాణభవన్‌లో కేసీఆర్‌ను కలిసి మాట్లాడుతున్న రైతు బోర్ల రాంరెడ్డి, పక్కన ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 11 (నమస్తే తెలంగాణ): తెలంగాణ వ్యాప్తంగా బోర్ల రామిరెడ్డి అంటే తెలియని వారు ఉండరు. ఉమ్మడి రాష్ట్రంలో బోర్లు వేసీవేసీ విసిగి వేసారి చివరికి తన ఇంటిపేరునే బోర్ల రామిరెడ్డిగా మార్చుకున్న ఆ రైతు మంగళవారం తెలంగాణభవన్‌లో కనిపించాడు. పార్టీ ప్రజాప్రతినిధులతో కేసీఆర్ సమావేశం ఉన్నదని తెలుసుకొని నల్లగొండ జిల్లా ముషంపల్లికి చెందిన బైరెడ్డి రాంరెడ్డి తెలంగాణ భవన్‌కు వచ్చారు. ఆయనను బీఆర్ఎస్ నాయకులు గుర్తించి భవన్‌లోపల కూర్చోబెట్టారు. బీఆర్ఎస్ ఎల్పీ సమావేశం అయ్యాక కేసీఆర్ నేరుగా రామిరెడ్డి వద్దకు వచ్చి 'రామన్నా.. బాగున్నవా?' అంటూ ఆత్మీయంగా పలకరించి, యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఆ తర్వాత రామిరెడ్డి మాట్లాడుతూ 'రాష్ట్రంలో ఎవుసం పరిస్థితి మళ్ల మొదటికొచ్చింది. ఏం మంచిగలేదు. మళ్లీ ఫైట్ చెయ్యాలె. ఊర్లల్ల రైతుల అరిగోస పడుతున్నరు. మల్లా మీరే తండ్లాడాలె. మళ్ల ఉద్యమం చేయాల్సిన పరిస్థితిని ఈ కాంగ్రెసోళ్లు తీస్కచ్చిండ్రు. అప్పుడు సమైక్య పాలకులతో కొట్లాడినట్టు ఇప్పుడు కాంగ్రెసోళ్లతో కొట్లాడే పరిస్థితి తెచ్చిండ్రు.. మా సాగర్ (నాగార్జునసాగర్) పరిస్థితి అంతంతమాత్రమే అయింది. ఏపీ సీఎం చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని చేతిలో పెట్టుకున్నడు. కేఆర్ఎంబీ (కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు)పై పెత్తనం చెలాయిస్తున్నడు. వాటాకు మించి నీళ్లు తీస్కపోతున్నా తెలంగాణ కాంగ్రెస్ నాయకులకు అడిగే దమ్ములేదు. పరిస్థితి ఇట్లనే ఉంటే రేపు హైదరాబాద్‌కు కూడా తాగునీళ్లు దొరకవు. సాగర్ నీళ్లన్నింటినీ ఒడగొట్టిచ్చిండ్రు. ఖతం పట్టిచ్చిండ్రు. కాంగ్రెసోళ్లకు పాలనా దక్షత లేదు.. ప్రాజెక్టులు నింపి వాడే విధానం తెల్వదు.. అసలు తెలంగాణ గవర్నమెంట్‌కు ఆజమాయిషీ అనేదే లేకుండా పోయింది. పరిస్థితి అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని లెక్క తయారైంది. సీఎంకు చిత్తశుద్ధి ఉంటే సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ వెయ్యాలె. కృష్ణాలో మా వాటా మాకే ఉండాలని కొట్లాడాలె. సార్ (కేసీఆర్) ఉన్నప్పుడు మా వాటా మాకిస్తవా? చస్తవా? అని గేటుకు తాళంపెట్టి నా నీళ్లు నాకే.. నీ నీళ్లు నీకే అని కొట్లాట పెట్టుకొని నీళ్లిచ్చిండు. పదేండ్లు రైతులు ఏ కష్టం లేకుంట ఉన్నరు. ఇప్పుడు పరిస్థితి మొదటికచ్చింది' అని ఆవేదన చెందాడు.

ఓయూ మెస్ అన్నంలో బ్లేడు

- ఆందోళన బాటపట్టిన విద్యార్థులు
- రాజకీయాలు బంద్ చేసి.. విద్యార్థులపై దృష్టి పెట్టండి
- సీఎంకు ప్రవీణ్‌కుమార్ హితవు

అన్నంలో కనిపించిన బ్లేడు, రోడ్డుపై ఆందోళన చేస్తున్న ఓయూ విద్యార్థులు

హైదరాబాద్, మార్చి 11 (నమస్తే తెలంగాణ), ఉస్మానియా యూనివర్సిటీ: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఉస్మానియా యూనివర్సిటీ ప్రతిష్ట నానాటికీ దిగజారుతున్నది. హాస్టల్‌లో నాణ్యమైన ఆహారం పెట్టడం లేదని విద్యార్థులు ఆందోళన చేసిన ఘటనను మరువకముందే తాజాగా మంగళవారం రాత్రి న్యూ గోదావరి హాస్టల్ మెస్‌లో వడ్డించిన ఆహారంలో బ్లేడ్ కనిపించడం కలకలం రేపింది. దీంతో విద్యార్థులు రోడ్డెక్కి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. ఆహారం నాణ్యతపై ఎన్నిసార్లు నిరసనలు చేసినా పరిస్థితిలో మార్పు రావడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలో ఆహారంలో పురుగులు మాత్రమే వచ్చేవని, ఇప్పుడు ఏకంగా రేజర్ బ్లేడ్లు వస్తున్నాయని మండిపడ్డారు. వర్సిటీ ఉన్నతాధికారులు వివరణ ఇచ్చేవరకు తాము ఆందోళన విరమించబోమని స్పష్టం చేశారు. ఆహారంలో బ్లేడ్ రావడంతో కాంగ్రెస్ సర్కారుపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.11 వేల కోట్లతో ప్రపంచ స్థాయి హైటెక్ సమీకృత గురుకులాలు నిర్మిస్తామని గప్పాలు కొడుతున్నారని, కానీ ఉస్మానియా యూనివర్సిటీ హాస్టల్‌లో అన్నంలో పురుగులు, బ్లేడ్లు వస్తున్నాయని విమర్శించారు. ఉస్మానియా విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేస్తున్నారని, రాజకీయాలు బంద్ చేయాలని పేర్కొన్నారు. కమీషన్ల కోసం సమీక్షలు, ప్రెస్‌మీట్లు పెట్టడం మానేసి రాష్ట్ర భవిష్యత్తును కాపాడే విద్యార్థుల చదువు, ఆరోగ్యం గురించి ఆలోచించాలని చురకలంటించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి హితవు పలికారు.

APPOINTMENTS

Dr. V.R.K. COLLEGE OF LAW
Established by Dr. V.R.K. Educational Society
Ph: 040-29888786, 9849134598, Fax: 040-66669915, Email : drvrkcollegeoflaw@gmail.com

Recruitment of PROFESSOR, ASSOCIATE PROFESSORS, ASSISTANT PROFESSORS and LIBRARIAN

Applications are invited from eligible candidates for the post of **PROFESSORS, ASSOCIATE PROFESSORS AND ASSISTANT PROFESSORS** in following specialization. Interested candidates can send their Resume along-with copies of certificates, PAN Card, Aadhar Card and Photograph to Email Id: drvrkcollegeoflaw@gmail.com.

1). **PROFESSOR**: Ph.D. in Law specializations with 10 Years of Teaching Experience.
2). **ASSOCIATE PROFESSOR** :Ph.D. in Corporate Law / Constitutional Law / Labour Law / Family Law / Environmental Law or in Allied Subjects.
3). **ASSISTANT PROFESSOR** :LLM in any specialization with a minimum of 55% Marks.

HUMANITIES

4). **ASSISTANT PROFESSORS** in MBA &POLITICAL SCIENCE / HISTORY / PSYCHOLOGY / ECONOMIC AND SOCIOLOGY M.A. in relevant subject with a minimum of 55% Marks (Preferably B.Ed./M.Ed./NET/SLET).
5). **LIBRARIAN** M.L.I.Sc. with a minimum of 55% Marks

Dr. V.R.K. GROUP OF INSTITUTIONS
Office: 10-3-304, Humayun Nagar, Masab Tank, Hyderabad. Ph: 9441346206, 8008517140, 9949215578, 9849345832. Fax: 040-66669915, Email: shadanrecruitment2022@gmail.com

Applications are invited from eligible candidates for the post of **PROFESSORS, ASSOCIATE PROFESSORS AND ASSISTANT PROFESSORS** in our following colleges. Interested candidates can send their Resume along-with copies of certificates, PAN Card, Aadhar Card and Photograph to Email Id: shadanrecruitment2022@gmail.com.

1) Dr. V.R.K. Women's College of Engg. and Tech., Aziznagar(V), R.R. Dist.
2) Dr. V.R.K. Women's College of Pharmacy, Aziznagar(V), R.R. Dist.
3) Dr. V.R.K. Institute of Pharmaceutical Sciences, Mehdipatnam, Hyderabad.
4) Dr. V.R.K. College of Pharmacy, Jagtial District.

Faculty required in the following departments

Computer Science & Engineering (CSE)	Electronics & Communication Engg (ECE)	Electrical & Electronics Engineering (EEE)
Civil Engineering (CE)	Mechanical Engineering (ME)	Master of Commerce (M.Com.)
M.Sc. (Mathematics)	M.Sc. (Physics)	M.Sc. (Chemistry)
M.A. (English)	M. Pharmacy (Pharmaceutics)	M. Pharmacy (Pharmacology)
M. Pharmacy (Pharma Analysis)	M. Pharmacy (Pharmacognosy)	M. Pharmacy (Pharmacy Practice)

NOTE: Qualification and Experience as per AICTE/PCI Norms.
Salary will be as per AICTE/PCI Norms, based on qualification and experience.

SHADAN GROUP OF INSTITUTIONS
Office: 6-2-978, Khairtabad, Hyderabad. Ph: 8143339722, 9848446115, 9848308312, 9849626861, Fax:040-66669915, Email: shadanrecruitment2022@gmail.com

Applications are invited from eligible candidates for the post of **PROFESSORS, ASSOCIATE PROFESSORS AND ASSISTANT PROFESSORS** in our following colleges. Interested candidates can send their Resume along-with copies of certificates, PAN Card, Aadhar Card and Photograph to Email Id: shadanrecruitment2022@gmail.com.

1) Shadan College of Engineering and Technology (Autonomous), Peerancheru, Hyderabad.
2) Shadan Women's College of Engg. and Technology (Autonomous), Khairtabad, Hyderabad.
3) Shadan Women's College of Pharmacy, Khairtabad, Hyderabad.
4) Shadan College of Pharmacy, Peerancheru, Hyderabad.

Faculty required in the following departments

Computer Science & Engineering (CSE)	Electronics & Communication Engg (ECE)	Electrical & Electronics Engineering (EEE)
Information Technology (IT)	Civil Engineering (CE)	Mechanical Engineering (ME)
M.Sc. (Mathematics)	M.Sc. (Physics)	M.Sc. (Chemistry)
M.A. (English)	Master of Business Administration (MBA)	Master of Commerce (M.Com.)
M. Pharmacy (Pharma Analysis)	M. Pharmacy (Pharmacognosy)	M. Pharmacy (Pharmacy Practice)
M. Pharmacy (Pharmaceutics)	M. Pharmacy (Pharmacology)	Pharm-D
Librarian (M.L.I.Sc.)	Lab. Technicians for Engg. & Pharmacy colleges	Office Assistants

NOTE: Qualification and Experience as per AICTE/PCI Norms.
Salary will be as per AICTE/PCI Norms, based on qualification and experience.